పాలకుర్తిలో పోలీసు సిబ్బందితో ఏసీపీ అంబటి నర్సయ్య

నేరాల నియంత్రణకు పోలీసులు కృషి చేయాలి

పాలకుర్తి, డిసెంబర్ 27: నేరాల నియంత్రణతోపాటు శాంతిభద్రతల విషయంలో పోలీసులు జాగ్రత్తగా ఉండాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఏసీపీకి స్వాగతం పలికారు. ఆనంతరం పోలీస్‌స్టేషన్‌లో అంబటి నర్సయ్య మొక్కలు నాటారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించి నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, గుట్కా, మట్కా, ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపాలన్నారు. సీఐ, ఎస్సైల పనితీరుపై ఏసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్సైలు దూలం పవన్‌కుమార్, మేకల లింగారెడ్డి, యాకూబ్‌హుస్సేన్, చింత రాజు, సృజన్‌కుమార్, ఏఎస్సై రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎండీఆర్టీకీ ఎంపికైన గోరంతల యాదగిరి

యాదగిరిని సన్మానిస్తున్న ఎల్ఐసీ అధికారులు, ఉద్యోగులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 27 : అమెరికాలో జరిగే ప్రపం చ స్థాయి గుర్తింపు కలిగిన ఎండీఆర్టీ (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ మీటింగ్)కు మండలంలోని శివునిపల్లికి చెందిన గోరంతల యాదగిరి మరోసారి ఎంపికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను స్టేషన్‌ఘన్‌పూర్ ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ జయ మోతీలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల్లో ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పిస్తూ, ఎక్కువ మందికి మెరుగైన బీమా పాలసీలను అందించడమే గాక ప్రజలకు సేవలందించినందుకు యాదగిరి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. సమావేశంలో ఎల్ఐసీ జనగామ బ్రాంచి ఎస్‌బీఎం హరిలాల్, ఏబీఎం దునిలాల్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ కోటి పాల్గొన్నారు.

ఇళ్ల సర్వేను పక్కా నిర్వహించాలి : మేయర్

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, డిసెంబర్ 27 : గ్రేటర్‌లో డివిజన్ల వారీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సమగ్ర సమాచారంతో పక్కాగా నిర్వహించాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్వేలో సూచించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేకు వస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, టీఎంసీ రమేశ్, ఆర్ఐ విజయ్, సీవో రజిత, ఆర్‌పీలు షర్మిల, సునీత, లక్ష్మి, అరుణ, మంజుల పాల్గొన్నారు.

గ్రేటర్‌లో 50,934 ఇళ్ల సర్వే..

గ్రేటర్ కార్పొరేషన్‌లో పరిధిలో 1,43,255 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, శుక్రవారం వరకు 50,934 దరఖాస్తుదారులపై సర్వే చేశారు. ఇంకా 92,321 దరఖాస్తులను సర్వే చేయాల్సి ఉంది. గ్రేటర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పాలకుర్తిలోని ఎంపీడీవో ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న జీపీ ఉద్యోగులు



జనగామలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

జీపీ ఉద్యోగుల సమస్యలపై టోకెన్ సమ్మె

- పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన
- జిల్లా వ్యాప్తంగా జీపీ ఉద్యోగులు, కార్మికుల నిరసన

బచ్చన్నపేటలో సమ్మెలో పాల్గొన్న పంచాయతీ ఉద్యోగులు

బచ్చన్నపేట, డిసెంబర్ 27 : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బచ్చన్నపేట మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. రెండు రోజుల పాటు నిర్వహించే టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం సంఘం నాయకులు మురళి, శ్రీనివాస్, ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్, శ్రీనివాస్, అశోక్, దయాకర్ మాట్లాడారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, జీవో 51ని ఎత్తివేయాలని, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ, లక్ష్మి, కిష్టయ్య, గోపాల్ పాల్గొన్నారు.

జనగామరూరల్‌లో..

జనగామ రూరల్ : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలను పెంచాలని జీపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలో జీపీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీపీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కుక్కల సోమన్న మాట్లాడుతూ ఐదు నెలలుగా జీపీ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వేతనాలు చెల్లించకుంటే ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామా యాదిరెడ్డి, పరంజ్యోతి, ధరావత్ శ్రీనివాస్, గుండెవేని కుమార్, అనుముల కుమార్, గాదరి యా కయ్య పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సీపీఎం అండగా నిలిచి పోరాడాలని పలువురు కోరారు. పార్టీ జిల్లా మహాసభలకు హాజరైన రాష్ట్ర నాయకులు అబ్బాస్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డికి జీపీ ఉద్యోగుల సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, కార్యదర్శి నారోజు రామచందర్, కోశాధికారి బస్వ రాంచందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీను, సుందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, సోమన్న, మాన్య, శంకర్ పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం నెరవేర్చాలి

సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో ధర్మ సమాజ్ పార్టీ నేత విశారదన్ మహారాజ్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 27 : సమగ్ర శిక్షా ఉద్యోగులను (ఎస్ఎస్ఏ) రెగ్యులరైజ్ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 18 రోజులకు చేరాయి. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అకాల మృతికి ఆయన సంతాపం తెలిపారు. అనంతరం దీక్షలకు మద్దతుగా తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పాలకులు ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం లేదన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వానికి రెండు గంటలు సమయం దొరికింది కానీ ఆకలిదప్పులతో తల్లడిల్లుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు కనిపించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఆందోళనకారులను కనీసం చర్చలకు కూడా పిలువడం లేదన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరి వీడి విద్యాశాఖలో ప్రధానమైన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి భైరగోని దయాకర్‌గౌడ్, గోరంట్ల యాదగిరి, రాజ్‌కుమార్, రొయ్యల రాజు, కొయ్యడ దస్తగిరి, తరేశ్, కిషన్, మధు, అన్నపూర్ణ, రాధిక, మహాలక్ష్మి, సునీత, రాణి, సోని, దీనామణి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం ఇస్తున్న నాయకులు

రజక రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా భాస్కర్

బచ్చన్నపేట, డిసెంబర్ 27 : తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా ఆరేళ్ల భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి వివరాలు వెల్లడించారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభకు మండల నుంచి రజకులు తరలిరావాలని కోరారు. నాయకులు జలందర్, రమేశ్, మల్లేశం, నాగరాజు, శ్రీధర్, శివకుమార్ పాల్గొన్నారు.

దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన మన్మోహన్‌సింగ్

సంతాప సభల్లో నాయకులు

పాలకుర్తిలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నర్మెట/బచ్చన్నపేట/తరిగొప్పుల/రఘునాథపల్లి/పాలకుర్తి/దేవరుప్పుల, డిసెంబర్ 27: భారత ప్రధానిగా మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన నేపథ్యంలో శుక్రవారం నర్మెటలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞపురం శ్రీధర్, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, చెవుల పరశురాములు, వలబోజు శ్రీనివాస్ పాల్గొన్నారు. బచ్చన్నపేటలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, గుర్రపు బాలరాజు, అలీంపూర్ మాజీ ఎంపీటీసీ మసూద్ దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరి మహాత్మాచారీ, నల్లనాగుల వెంకటాచారి, హరీశ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. తరిగొప్పులలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్, చిలివేరు సంపత్, ఎర్రవెల్లి పోశయ్య, మంద చంద్ర య్య,లూకా, థామస్, కొమురయ్య, యా కూబ్‌పాషా, సాయిరెడ్డి తదితరులు నివాళులర్పించారు. రఘునాథపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమాలపాటి రవీందర్, బానోత్ భిక్షపతి, అల్లిబిల్లి కృష్ణ, పేర్ని రవి, ఎండీ బాషుమియా, మినుముల వెంకట్‌రెడ్డి, కడారి రవి, అరూరి శ్రీనివాస్, యాదరాములు, ఇబ్రహీం పాషా, అప్జల్, కరుణాకర్ నివాళులర్పించారు. పాలకుర్తిలో నిర్వహించిన సంతాప సభలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్‌సింగ్ పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్యా మంజుల, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, వీరమనేని యాకాంతారావు, జలగం కుమార్, కమ్మగాని నాగయ్య, బైర్ భార్గవ్, పెనుగొండ రమేశ్, గాదెపాక భాస్కర్, పన్నీరు వెంకన్న, గుగ్గిళ్ల ఆదినారాయణ, గడ్డం యాక సోమయ్య, మ ణెమ్మ, ఆంజీరావు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల నేతృత్వంలో..

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు దేవరుప్పలలో శుక్రవారం దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న, మండల అధ్యక్షుడు బస్వ రాంచందర్ నేతృత్వంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ఎల్లయ్య, ధరావత్ ప్రతాప్, ఉత్తపు అయిలయ్య, చింత అశోక్, గనగాని ఉప్పలయ్య, పరుశరాములు, మరిపల్లి అంజయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, వేదికపై నాయకులు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకే జమిలి ఎన్నికలు

- ప్రధాని మోదీ విధానాలను వ్యతిరేకించాలి
- సీపీఎం రాష్ట్ర నేత ఎండీ అబ్బాస్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 27 : కేంద్రంలో మరోసారి అధికారంలో వచ్చిన ప్రధాని మోదీ ఒకే దేశం, ఒకే చట్టం అమలు చేయాలనే లక్ష్యంతో జమిలీ ఎన్నికలు తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారని, ఇది అమలైతే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా మూడో మహాసభలు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. అంతకు ముందు స్థానిక బస్టాండ్ నుంచి రైల్వే గేట్ క్రీడా ప్రాంగణం వరకు వేలాది మంది పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి మునిగల రమేశ్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ఎండీ అబ్బాస్, జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మతతత్వ విధానాలను అమలు చేసేందుకు ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో అధ్యక్ష తరహా పాలన తీసుకొచ్చేందుకు పార్లమెంటులో చట్టం చేసేందుకు కుటిల యత్నాలు చేస్తున్నదన్నారు. కేంద్రంలో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతులు, కార్మికులు, పేదలకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తూ ఆర్థికంగా భారాలు మోపుతున్నారని వివరించారు. నిరుద్యోగులకు దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ అమలు చేయలేదని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీపీఎం నేతలు అబ్బాస్, జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను కాల రాయడం బీజేపీకి పరిపాటిగా మారిందన్నారు. మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. దేశంలో దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతుభరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని, కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సిద్దిపేట, జగిత్యాల జిల్లాల కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, పుప్పాల శ్రీకాంత్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు, యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సింగారపు రమేశ్, కోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కోడెపాక యాకయ్య, జోగు ప్రకాశ్, భూక్యా చందునాయక్, ఓయూ విద్యార్థినేత ఎం రవి, మండల కార్యదర్శులు సాధం రమేశ్, గుండెబోయిన రాజు, గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య పాల్గొన్నారు.

గిడ్డంగులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపల్లి, డిసెంబర్ 27 : పండించిన పంటలను నిల్వ చేసేందుకు ఏర్పాటు చేసిన గిడ్డంగులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ హైదరాబాద్ సహాయ సంచాలకులు డాక్టర్ జ్యోతి అన్నారు. మండలంలోని శ్రీమన్నారాయణపురంలో ఏరువాక యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో గిడ్డంగుల్లో నిల్వ చేసిన వ్యవసాయ ఉత్పత్తుల రుణాల-పథకాలు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. జ్యోతి మాట్లాడుతూ మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనప్పుడు గిడ్డంగుల్లో పంటలు నిల్వ చేసి 7 నుంచి 8 శాతం వడ్డీకి రుణాలు పొందవచ్చని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి, పత్తిలో రసాయన ఎరువులు తగ్గించాలని సూచించారు. పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని ఆయన కోరారు. ఇందుకు రైతులు వ్యవసాయ అధికారుల నుంచి సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ్‌పాండే బీసీ ఐ ప్రతినిధులు వెంకటేశ్వర్లు అబ్బయ్య చంద్రశేఖర్, ప్రొఫెసర్ విజయకాంత్, రైతులు రమేశ్, శేఖర్ బీరయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త అనిల్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న అంబర్ కిశోర్ ఝా

రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

- పంచాయితీలకు పోలీసులు దూరంగా ఉండాలి
- తప్పుడు కేసులు నమోదు చేస్తే కఠిన చర్యలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

నయీంనగర్, డిసెంబర్ 27 : ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం హనుమకొండలోని కమిషనరేట్ ఆఫీస్‌లో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్షాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి తగాదాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకున్నారనే అంశాలపై ఆయన సమీక్ష జరిపారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై చర్చించడంతో పాటు వారికి పలు సూచనలు చేశారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, నిజాయితీగా పని చేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా ఉండాలన్నారు. తప్పుడు కేసులు నమోదు చేయొద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతాయని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏసీపీ మనన్ భట్, అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు

సెంట్రల్ లైటింగ్ సిస్టం నిర్వహించాలని వినతి

దేవరుప్పుల, డిసెంబర్ 27: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యుడు లొడంగి అశోక్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేశ్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు. హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి లైట్లు వెలిగించేలా చూడాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి సంపత్, కారుపోతుల విజయ్, ఆకుల సంతోష్ పాల్గొన్నారు.

శ్రీను కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, డిసెంబర్ 27: మండలంలోని మాధాపురం బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు చిలుకాని శ్రీను కుమారుడు నవీన్ మృతి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించార